# Celebrated International Mother Language Day

21.02.2018

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ద్రావిడ విశ్వవిద్యాలయంలోని భాషాభవనం సమావేశ మందిరంలో మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకుంటూ తెలుగు, కన్నడ, తమిళ లంబాడీ భాషల్లో విద్యార్థులు తమ తమ మాతృభాషల్లో ప్రసంగించారు. వారికి తమ మాతృభాషపై ఉన్న మక్కువను, అభిమానాన్ని చాటుకుంటూ, పెద్దలు, భాషాభిమానులు చెప్పిన సూక్తులను ప్రస్తావించారు. మాతృభాషాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ఆచరించవలసిన పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా ద్రావిడ విశ్వవిద్యాలయంలోని తెలుగు పండిట్ శిక్షణ పొందుతున్న ఎం.లక్ష్మి పిట్టకొంచెం కూతఘనం అన్నట్లుగా మాట్లాడుతూ... మాతృభాష దినోత్సవాన్ని సంవత్సరానికొకసారి మొక్కుబడిగా జరుపుకుని మాతృభాషకు ఎంతో సేవ చేస్తున్నట్లు సభలు ఏర్పాటు చేసుకుని, ప్రసంగాలు ఇస్తున్నారే గానీ వీరిలో ఎంత మంది మాతృభాషాభివృద్ధికి, మనుగడకు కృషి చేస్తున్నారో, తమ పిల్లలను ఇంగ్లీషు భాషపై వ్యామోహం పెంచుకోకుండా మాతృభాషలో చదివిస్తున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలని ఈ సందర్భంగా కోరింది. మాతృభాషాభివృద్ధికి తమవంతు తోడ్పాటు, సహకారం అందించకుండా ఉన్న వారు ప్రసంగించడానికి అనర్హులని సభాముఖంగా కోరింది.

మరో విద్యార్థిని లంబాడీ భాష గురించి లంబాడీ భాషలో మాట్లాడుతూ... లంబాడీలు కూడా తమ మాతృభాషను మాట్లాడకుండా ప్రాంతీయ భాషలైన తెలుగు, కన్నడ, తమిళ మొదలైన భాషల్లో మాట్లాడుతూ తమ భాష అంతరించడానికి కారకులవుతున్నారని,అందరితో పాటు లంబాడీ భాషను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత భాషాభిమానులపై ఉందని, ఈ భాషలపైన విస్తృతమైన పరిశోధనలు జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరింది.

కాంట్రాక్టు అధ్యాపకులు డా.శ్రీనివాస్ మాట్లాడుతూ... మాతృభాషలు అంతరించిపోతున్న విషయం సర్వేలలో తేలుతున్న మాట వాస్తవమేనని, మాతృభాషల మనుగడకు ఆయా భాషల్లో పాఠ్యబోధన, పరిశోధన, ముద్రణ విరివిగా చేపట్టినట్లైతే ఆయా మాతృభాషలను కాపాడుకోవడానికి వీలవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, డీన్లు ఆచార్య శారద, ఆచార్య డి.ఎల్.నారాయణప్ప, ఆచార్య సి.లోకనాథరెడ్డి, శాఖాధిపతులు డా.సత్యవాణి, డా.వివేకానందగోపాల్, డా.శివకుమార్, డా.జయలలిత, డా.భూక్య తిరుపతి, డా.దైవదత్తం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఎ.కె.వేణుగోపాల్‌రెడ్డి, అన్ని శాఖల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.


21
FEB.
18
03
00
PM
ద్రావిడ విశ్వవిద్యాలయం శ్రీనివాసవనం కుప్పం.
అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం
உலகத் தாய்மொழி நாள்


21
FEB.
18
03
00
PM
ద్రావిడ విశ్వవిద్యాలయం శ్రీనివాసవనం కుప్పం.
అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం
உலகத் தாய்மொழி நாள்